# జీవితాన్వేషణ

ప. గోపీచంద్

తండ్రి దగ్గరనుంచి వచ్చిన ఉత్తరాన్ని మళ్ళీ ఇంకోసారి చదువుకొని, బరువుగా నిట్టూర్చి ఆలోచనలో పడ్డాడు రఘు.

ఎందుకు వీళ్ళందరూ తనను హింసిస్తారు? పిల్లల సౌఖ్యాన్ని, ఆదర్శంగా పెట్టుకున్నట్లు తాము భావించి, తమ తొందరపాటు వల్ల వాళ్ళ జీవితాలలో క్రొత్తగా వచ్చే సమస్యలతో జీవితమంటే విరక్తి కలిగించి మరింత వేదాంతులుగా చేస్తారు తల్లిదండ్రులు. కొడుకుని ఒక యింటివాడిగా చేశామని మీసం ఖరానాగా దువ్వుకొని పెళ్ళిపందిట్లో కాబావుడిగా తిరుగుతాడు తండ్రి. నలుగురిలో గొప్పగా కొడుక్కి చేసిన పెళ్ళి విశేషాలు చెప్పుకుంటాడు. ఈ పెళ్ళి చేసి కొడుకుని బాగు చేశామని సంతృప్తిని సూచించే నిండుతనపు మందహాసాన్ని వ్యక్తం చేస్తాడు సంఘానికి. తనలాంటి తోటి తండ్రులకి: "హు, చూశారా, మా అబ్బాయిని బాగుచేశాను. వాణ్ణి ఒక ఇంటివాణ్ణి చేశాను. వాడూ, కోడలూ చిలకా గోరింకల్లాగ కాపురం చేస్తూ సుఖంగా ఉంటారు. వాళ్ళకి పిల్లలు పుడతారు. వాళ్ళకి నా పేరూ, మా ముసిలావిడ పేరూ పెట్టుకుంటారు. మేం కులుక్కు మనకుండానే మనమల పెళ్ళిళ్ళు కూడా చూసేసి వెళ్ళిపోతాం" అని బరువైన బాధ్యతను తాము మోస్తున్నట్టూ, అది ఈ నాటికి తీరిపోయినట్టూ భావిస్తారు. కాని తమ బాధ్యతే కొడుకు భుజాలమీద పెట్టేసంగతుకు బాధపడరు. సానుభూతి చూపించరు! ఇక తల్లి తనకొడుక్కి ఈ పెళ్ళి అనేది చేసిన వేనీ పున్నామ నరకంలో పడకుండా జాగ్రత్తగా స్వర్గలోకపు కోటగోడ ఎక్కించామనీ, మనుమల ముద్దుమాటలు విని జన్మ ధన్యం చేసుకోవాలనీ, ఇన్ని ఆశలు యీనాటికి సఫలమయ్యే శుభసమయం ప్రాప్తించిందనీ ఆనందభాష్పాన్ని రహస్యంగా పమిట చెంగుతో తుడుచుకుంటుంది. తన తోబుట్టువులు లాంఛనాల సరదాలతో తమ చిరకాల మనోరథాలన్నీ తీర్చుకుంటారు. బంధువులు ముత్తైదువలకోసం, పిండివంటల కోసం కీచులాడతారు.

నిజానికి తను పెళ్ళి చేసుకోడం ఇంతమంది ఉత్సాహ పడెయ్యడానికే గాని తను సుఖపడ్డానికి కాదు. చాలా కాలంనుంచి తను పెళ్ళి చేసుకోకూడదని సంకల్పించుకున్నాడు. పెళ్ళి చేసుకుని సుఖంగా జీవించే దంపతుల్ని మాత్రం చూసి ఆనందించగలడు. వివాహమనే సంఘటన తన జీవితంలోకి మాత్రం ప్రవేశించడం ఇష్టం లేదు. ఇదొక ఆదర్శమనీ, రఘూ ఆదర్శజీవి అనీ, ఆచరణకి సాధ్యం కాని ఆదర్శం నష్టానికే దారితీస్తుందనీ చాలామంది విమర్శించారు. తన సంస్కారపు అవధిలో లోకం లేదు కనుక తన ఆశయం వారికి అర్థంకాదని రఘు నమ్మకం.

క్రిందటి సెలవుల్లో వాళ్ళ ఊరికి వెళ్ళినప్పుడు ఈ విషయం మీద రఘూకీ, తండ్రికీ తీవ్రమైన వాగ్యుద్ధం జరిగింది.

ముసిలాయన "కుర్రాడులే, ఎప్పటికైనా తెలియకపోదు. మామాటకాదనే ధైర్యం ఉందా?" అని రఘు వినకుండా భార్యతో అన్నాడుకూడా. రఘు పట్టుదల ముసిలాయనకి ఆశ్చర్యమూ, అనుమానమూ కలిగించింది.

రఘుకి నాటి సంఘటనలన్నీ జ్ఞాపకం వచ్చాయి. అదంతా ఒక పీడకల. జీవితం నుంచి ఆ దుస్సంఘటనలన్నీ త్రోసివెయ్యాలని ప్రయత్నంచేస్తుంటాడు. కాని ఈ ఉత్తరం ఆ సంఘటనలన్నీ సింహావలోకనం చేయించింది.

తన తల్లిదండ్రులకీ, తనకూ రాజీకుదరని ఈ వాగ్యుద్ధం తమ అనుబంధానికి ప్రతిబంధకమౌతుందేమోనని ఆలోచించాడు. తన ఆదర్శాన్ని తండ్రి కోరికకు బలి ఇచ్చి జీవితాంతమూ అతికని బ్రతుకులతో సతమతం కావడమా? లేక తల్లిదండ్రుల కోపానికి గురై దూరం కావడమా? ఒక నిర్ణయానికి రాలేకపోయాడు.

ఆ మర్నాడు రాత్రి ఊరికి తిరుగుప్రయాణం. పొద్దున తండ్రి ఆఫీసుకి వెళ్ళినసమయం చూసుకొని, తల్లి ఎంతో కాలం నుంచి మనస్సులో దాచుకున్న విషయాలన్నీ మాట్లాడాలనీ నిశ్చయించుకుంది. ఆమె ప్రయత్నాన్ని రఘు గ్రహించాడు. చివరికి తల్లిదండ్రులలో ఏ ఒక్కరైనా తన ఆశయాన్ని అర్థంచేసుకోగలిగితే చాలునని అతను ఆశపడ్డాడు.

ఈ ప్రస్తావన ఎలాగ ప్రారంభించాలో, తనని దారిలోకి తీసుకువచ్చేటట్లు ఎలాగ నచ్చజెప్పాలో ఆమె ఆలోచించుకుంటున్నట్టు ఆమె నిశ్శబ్దతని బట్టి ఊహించాడు. తనే ప్రారంభించాడు.

"అమ్మా, జీవితంలో తెలిసి చేసేతప్పులూ, తెలియక చేసేతప్పులూ ఒకే విషఫలితాన్ని ఇస్తాయి. అందరు తల్లిదండ్రులూ తమ పిల్లల పెళ్ళిబాధ్యతల్ని మీద వేసుకున్నట్టే మీరూ నాది వేసుకున్నారు. అందరు తల్లిదండ్రులలాంటి వారే మీరు. కాని అందరి కొడుకులలాంటి వాణ్ణి కాను. ఇక్కడే భేదం. సృష్టిలో చాలా వస్తువులు ఏదో ఒక ప్రయోజనానికి ఉపయోగపడుతున్నా, కొన్ని వస్తువులు అసలు ఉపయోగం అనే ఉద్దేశానికే సృష్టించబడలేదు, దానికి నా వైవాహిక జీవితం ఒక ఉదాహరణ."

ఇంత సంగ్రహమైన భాషలో అనల్పంగా తన ఆదర్శాన్ని అంతా ఇమిడ్చి స్పష్టం చేశానని రఘు తృప్తిపడ్డాడు. కాని అది అడియాస అని వెంటనే తేలిపోయింది!

"రఘూ! ప్రపంచంలో ఎందరు పెళ్ళిళ్ళు చేసుకోడంలేదు? ఎందరు సుఖంగా ఉండడంలేదు? దీనికి అర్హతలేమిటి, అడ్డుగోడ లేమిటి?" అంది ఆమె.

రఘు బాధపడ్డాడు. ఆమె కూడా తండ్రిలాగే మాట్లాడుతోంది!

"అమ్మా, నువ్వు వేరేవ్యక్తివి. అంటే నీ వ్యక్తిత్వం నా వ్యక్తిత్వానికి చాలా భిన్నమైనది. నీకు కలిగే అభిప్రాయాలూ, భావాలూ వేరు. నావి వేరు. కాబట్టి నా దృక్పథంతో నువ్వు ఈ విషయాన్ని ఆలోచించలేక పోతున్నావు.

కాని ఒకటి. ఎదుటి వ్యక్తుల జీవితాల్ని తమ జీవితాలతో సమన్వయించుకొని అర్థం చేసుకోలేకపోయినా, వారి జీవిత సమస్యలెంత కఠినమైనవో ఊహించవచ్చు." అన్నాడు.

రఘు ఈ విధంగా తర్కిస్తూ మాట్లాడడం ఆమెకు నచ్చలేదు.

"రఘూ, నీ జీవితానికి పెళ్ళివల్ల వచ్చే ప్రమాదం ఏమిటో చెప్పు?" అంది విసుగ్గా.

రఘు చాలా నిరుత్సాహ పడ్డాడు.

"అమ్మా, అందరి జీవితాలూ ఒక్కలాగే లేవు. ప్రపంచంలో పెళ్ళి చేసుకొనేవాళ్లు ఉండవచ్చు. అందరూ సుఖపడుతున్నారనుకోడం ఆత్మవంచన. భ్రమ. దానికి కారణం చాలామందికి వివాహం అతకదు. వివాహానికిముందు జీవితంలో సుఖంగా ఉన్నవాళ్ళు, వివాహమైన తరువాత విరాగులుగా మారడానికి ఇదే కారణం. అసలే అంతకుముందు ఉన్న జీవిత సమస్యలతో జీవితమంటే నరకమనే అభిప్రాయం కలిగిన వ్యక్తి. వివాహం తరువాత తన సమస్యలనేకాక, సంసార సమస్యలను గురించి కూడా ఆలోచించలేక, పరిష్కరించలేక జీవితంలో బ్రహ్మచారుల్నీ, వేదాంతుల్నీ, సన్యాసుల్నీ చూసి అసూయ పడడంలో ఆశ్చర్యం ఏముంది? వివాహానంతరం ఏ కొద్ది నెలలో అనుభవించిన దాంపత్య సౌఖ్యంతప్ప, పిల్లలూ, భార్యా, అకాల వార్ధక్యమూ, రోగాలూ, మనో వ్యాధులూ వీటితో బాటు ఇందరి సమస్యలకు పరిష్కార మార్గం కనిపించక మానవ జీవితం అంటే ఒక శాపం అనుకొని చావలేక జీవించేవారిని నేను ఎప్పుడూ చూస్తూనే ఉన్నాను. వారు వివాహం అనే పేరుతో మోస్తున్న ఈ సమస్యల బంధానికి అంతమంటూ లేకపోవడం చూసి జాలిపడుతూంటాను. వారి అనుభవాలు మాత్రం నా జీవితంలోకి ప్రవేశించకూడదని గుణపాఠం చెప్పుకుంటుంటాను. వద్దమ్మా వద్దు. వివాహమంటే సమస్యల తోరణం కాదు. జ్వాలా తోరణం. జీవితాంతం ఈ పంచాగ్ని మధ్యంలో పడి నరకబాధ అనుభవించాల్సిందే."

ఆమెకు అతన్ని నచ్చజెప్పగలనన్న ధైర్యం పోయింది. కోపంగా,

"జీవితంలో ఏ నాటికైనా నువ్వు ఒంటరితనానికి తప్పకుండా బాధపడకపోవు" అంది లేచిపోతూ.

"ఒంటరితనంలో ఆనందాన్ని కాక విషాదాన్ని చూసే వ్యక్తులలో చేరనమ్మా. అక్కడే నా జీవితానికీ, వారి జీవితాలకూ భేదం" అన్నాడు.

ఆమె లోపలికి వెళ్ళిపోతున్నదని ఆమెకు వినిపించేట్టు అవరోహణ స్వరంలోనుంచి, ఆరోహణ స్వరంలోకి హెచ్చించాడు ఆ వాక్యం.

ఆ సాయంత్రం తండ్రి తనతో మాట్లాడలేదు. పెడమొహం పెట్టుకుని ఇంట్లో తిరిగాడు తను కనిపించినప్పుడంతా. రైలు టైం అయింది. రఘు గుమ్మం దిగుతూ తల్లిదండ్రుల దగ్గర సెలవు తీసుకోడం ఎలాగ? అనే మీమాంసలో పడ్డాడు. తండ్రి మొహం తుఫాను రావడానికి ముందు ఒక విధమైన విచిత్ర గాంభీర్యం పొందిన ఆకాశం లాగ ఉండడం



విరహిణి
చిత్రం : పీరిశెట్టి అచ్యుతరావు.

చూసి ఈ సంఘర్షణకి రాజీ లేదని నిర్ణయించుకున్నాడు. గుమ్మం దిగుతున్న రఘుని చూసి గర్జిస్తున్నట్టు,


"నీ భవిష్యత్తుని నిర్ణయించుకునే అధికారివి నువ్వే అని పొరబాటు పడకు. పెద్దవాళ్ళు జీవితాన్ని అనుభవించి అర్థం చేసుకున్నవాళ్ళు. థియరీస్ వల్లించడమూ, జీవితాన్ని అనుభవించడమూ ఒక్కటి కాదు." అన్నాడు గంభీరంగా.

రఘు ఉద్రేకాన్ని ఆపుకోలేకపోయాడు.

"—కాని వివేచనాశక్తి ఉన్న వ్యక్తి థియరీస్ కీ, జీవిత స్వానుభవాలకూ భేదం వుండదు నాన్నా. ఆ థియరీసే జీవిత సారం!" అని దిగిపోయాడు మెల్లగా గబగబ.

తన వెనక తండ్రి నవ్విన నవ్వులో లక్ష అర్థాలు తీయవచ్చు. తన జీవిత సర్వస్వం మీద ఆయనకు సర్వస్వామ్యమున్నదనే అర్థం, ఒక బానిసమీద యజమానికి ఉండే సంపూర్ణ అధికారం, పిచ్చివాడి పిచ్చిమాటలకు హేళన సూచించే నవ్వు—ఇంకా, ఇంకా ఎన్నో అర్థాలు వెతుకుతూ టిక్కెట్టు కొని రైలెక్కాడు.

ఆ నవ్విన నవ్వులోని అధికారపాశమే తన స్వేచ్ఛాజీవితాన్ని బంధించగల నియంతృత్వపు హస్తాన్ని ఈ ఉత్తరంలో ప్రకటిస్తోంది. రఘు కోపంతో ఆ ఉత్తరాన్ని ఉండచుట్టి మూలకు గిరవాటు వేసి లేచాడు. ఆఖరిసారి తండ్రితో తన ఉద్దేశాన్ని చెప్పివేసి తన స్వేచ్ఛనూ, తన మహత్తర ఆదర్శాన్నీ నిలబెట్టుకోవాలని నిర్ణ



నికి వింతగా కనిపిస్తుంది" అని ఆపాడు.

ముసిలాయన చాలాసేపు ఓపికగా విన్నట్టు—

"ఇంకా ఉందా చెప్పవలసింది? అయిందా?" అన్నాడు.

రఘు "ఇంతకంటే చెప్పవలసిందేముంది నాన్నా" అన్నాడు.

వెంటనే తారాజువ్వలాగ లేచి—

"ఉద్ధరించావ్ లేవోయ్. జీవితాశయాలట! భావనా సుందరిట!! ప్రపంచంలో ఎందరు పెళ్ళిళ్ళు చేసుకుని సుఖంగా ఉండడంలేదు? నీ ఉపన్యాసం వింటూంటే ఏదో పాతకథ చెప్పినట్టు ఏదో అయితే గియితే మరేదో జరుగుతుందని అపని మానుకున్నవాడి అతితెలివిలాగ ఉంది" అన్నాడు చిరాకుగా.

"కాదు నాన్నా. భవిష్యత్తులో జరగని అసంభవాల్ని ఊహించి భయపడిపోయి పిరికివాడిలాగ వివాహాన్ని నిరాకరించడం లేదు. వ్యక్తిత్వాల విభేదాలు వ్యక్తుల జీవితాలను వేరువేరుగా నిర్ణయిస్తుంటాయి. ఇందుకే నా జీవితానికీ, మిగత అనే ఇతరుల వైవాహిక జీవితాలకూ భేదం! వివాహం అనే సంప్రదాయాన్ని గౌరవించడంకోసం నా యీ కల్పిత సౌఖ్యాన్ని త్యాగం చెయ్యలేను. జీవితంలో వ్యక్తి సౌఖ్యానికి శాశ్వతత్వం ఉండాలంటే ప్రేమ అనే దివ్యానుభూతి అజరామరం కావాలంటాను. ఈ 'ప్రేమ' వివాహం కావడంతో దంపతుల శారీర కానుభూతితో క్షీణించిపోతుంది. కాని మానసికానుభూతివల్ల మాత్రమే ప్రేమలో నిత్యనూతనత్వం, తపనా, ఆనందమూ శాశ్వతంగా ఉంటాయి" అన్నాడు రఘు.

"ఇంత డొంక తిరుగుడుగా చెప్పడమెందుకు? నువ్వు ఎవరినైనా ప్రేమించావా? నిజం చెప్పు?" అన్నాడు రహస్యం కనుక్కున్నట్టు.

"నా మానసిక ప్రణయారాధనలోని ప్రేమని పొందడానికి లోకంలోని ఏ స్త్రీకీ అర్హత లేదు నాన్నా" అన్నాడు రఘు, తన ఆదర్శాన్ని తండ్రి అర్థం చేసుకోలేకపోయాడనే విచారంతో.

ఇంక ఓపిక పట్టలేక కోపంతో అరిచాడు ముసిలాయన.

"అయితే నవలలద్వారా, సినిమాల ద్వారా నువ్వు నేర్చుకున్నదాన్ని నీ జీవితంలో ప్రవేశపెట్టుకొని చేతులారా నాశనమౌతావా?"

"నవలలూ, సినిమాలూ వాస్తవిక జీవితాల్లో జీవించడానికి ఉపయోగపడే విలువైన జీవిత సత్యాలను బోధిస్తే స్వీకరించడంలో తప్పులేదు నాన్నా. అయితే వాస్తవిక జీవితాలకు అనుభవ దూరమైన అసత్యాలను బోధిస్తే వాటిని స్వీకరించలేను. కాని ఒక్కటి. మీరనుకుంటున్నట్టు నాయీ ఆశయాన్ని నవలలనుంచీ, సినిమాలలోనుంచి గ్రహించలేదు. దీన్ని నా జీవితం బోధించింది."

"వ్యవహారం చెయ్యి దాటిపోతోంది. చాలాకాలంనుంచి ఓర్పుగా ఉంటున్నాను. ఏమైనా సరే యీ పెళ్ళి జరిగితీరాలిసిందే. ఆయనకు మాటకూడా ఇచ్చేశాను" అన్నాడు తండ్రి

"తల్లిదండ్రులు పిల్లల సౌఖ్యాన్ని కోరుతున్నప్పుడు వారి వివాహాల విషయంలో స్వేచ్ఛను ఇవ్వడంకన్నా కావలసిందేముంది నాన్నా" అన్నాడు.

"నీ పంతాన్ని వదలకపోతే నీకీ ఇంట్లో స్థానంలేదని తెలుసుకో. నిన్ను కని, పెంచి, పెద్దవాణ్ణి చేసినందుకు కృతజ్ఞత ఇదేనన్న మాట?"

"ఇకనీ పొరపాటు పిల్లలు తమ మాట వినకపోతే ఆఖరి ప్రయత్నంగా పెద్దవాళ్ళు ప్రయోగించే దండోపాయం. పెంచిన కృతజ్ఞతాభావానికి జీవిత సౌఖ్యాన్ని అమ్మి ఋణం తీర్చుకోవాలని శాసించడం వాంఛనీయమైనది కాదు. కృతజ్ఞత హృదయంలో దాచుకుని నిశ్శబ్దంగా అనుభవించే గౌరవభావం," అన్నాడు రఘు.

"నువ్వు నాకే చదువు చెబుతున్నావ్. విశ్వాసఘాతకుడా! వెంటనే ప్రయాణం కట్టు" అని లేచి వెళ్ళిపోయాడు తండ్రి.

సంప్రదాయానికి తలవంచలేదని సంఘం విశ్వాసఘాతకుడి వేషం వేసింది. లోకంలో స్వతంత్రంగా ఆలోచించుకుని, జీవించడంలో స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోడాన్ని అడిగిన వివేచనాశక్తిగల వ్యక్తులను విప్లవకారులుగా రంగుపూస్తుంది సంఘం! చచ్చినా, చావలేక జీవిస్తున్నా ఆ సంప్రదాయాలను గౌరవించవలసిందే!

ఆ సంప్రదాయాల చాకచక్యాలు కొందరి జీవితాలకు సరిపడక పోయినా సంఘంలో బరువుగా తన్నుకులాడి ఊపిరాడక చిత్రవధ అయినా సరే.

రఘు కళ్ళనుంచి నీళ్ళు కారాయి. తన స్వతంత్రంగా సౌఖ్యంకోసం ఆదర్శాన్ని కాలరించుకున్నందుకు తండ్రి—తనకు దూరంగా ఉండాలని ప్రవాస శిక్ష విధించాడు! తను ఈ ఇంట్లో ఉంటే తన తల్లిదండ్రులకు మనశ్శాంతి ఉండదు.

రఘు లేచి ప్రయాణ సన్నాహాలు చేసుకోడానికి లోపలికి వెళ్ళిపోయాడు. రాత్రి ప్రయాణ సమయం సమీపించింది.

రైలుకి వెళ్ళబోతూ తల్లిపాదాలకు వంగి నమస్కరించి, అన్నాడు:

"అమ్మా నాకు జీవితాన్ని ప్రసాదించిన దేవతవి. నీకెప్పుడు కావలసినా నా దగ్గరికి నువ్వు రావచ్చునని అనడానికి నే నెవరిని?"

ఆమె పాదాలమీద అతని వెచ్చని అశ్రుకణాల స్పర్శకు ఆమెలోని మాతృత్వం అగ్నిపర్వతంలాగ బద్దలయి మేల్కొన్నది. ఆమె రహస్యంగా కళ్ళు ఒత్తుకుంది. తండ్రి వైపు చూసి మెట్లు దిగాడు.

తననుగురించి తానుఆత్మపరిశీలన చేసుకుంటున్నట్టు ముసిలాయన కిటికీలో నుంచి చీకటిలోకి చూస్తూ నిలబడ్డాడు.

ఆ ఇల్లంతా చేతనా రహితంగా, నిర్జీవంగా చీకట్లు కమ్ముకున్నాయి. రఘు వెళ్ళిపోతున్నవైపు గాలివాన రావడానికి ముందు ఆకాశమంతా కమ్ముకునే కారుమబ్బులతో కటిక చీకటి కాటుకలాగ పులుముకుంది. ★




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్శనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్ట్రగహము లేనయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకట్ మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒక సారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.